క్లుప్తంగా

సేవాహిత కార్యక్రమాలు అభినందనీయం



నిత్యవసరాలు అందజేస్తున్న సీఐ ఖాజావలి

కనిగిరి రూరల్: అల్ హాఫ్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సేవాహిత కార్యక్రమాలు అభినందనీయమని సీఐ ఎస్కే ఖాజావలి అన్నారు. స్థానిక 11వ వార్డు కాశిరెడ్డి కాలనీలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కస్తూరి అనే మహిళ మృతి చెందడంతో ఆమె ఇద్దరు పిల్లలు నిరాశ్రయులైయ్యారు. దీంతో సొసైటీ ఆధ్వర్యంలో చిన్నారుల అమ్మమ్మ, తాతయ్యలకు నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను, రూ.6 వేల నగదు, దుస్తులను సీఐ ఎస్కే ఖాజావలి చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. సీఐ ఎస్కే ఖాజావలి మాట్లాడుతూ పేదవారికి ఎంతో కొంత సాయం చేయాలనే ఉన్నత సంకల్పాన్ని, సేవా నిరతిని కొనియడారు.

జగనన్న కాలనీలో గృహాలు ప్రారంభం



నూతన గృహాన్ని ప్రారంభించిన దృశ్యం

సింగరాయకొండ: మండలంలోని పాకల జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన గృహాలను మంగళవారం గృహనిర్మాణశాఖ ఏఈ నాగరాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఏఈ నాగరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం 1.0 కింద జగనన్న కాలనీల్లో ఇప్పటివరకు 670 పూర్తికాగా వాటిని ప్రారంభించామన్నారు. ప్రస్తుతం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం 2.0 లో భాగంగా పూర్తయిన భవనాలను ప్రారంభిస్తామన్నారు. పాకల సర్పంచ్ సైకం చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి సుభాని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పామూరు: ప్రభుత్వం రవాణా రంగంలో పనిచేస్తున్న ఆటో డ్రైవర్ల, ఇతర కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి అన్నారు. స్థానిక వైఎస్సార్ సెంటర్‌లో మంగళవారం ఆటోడ్రైర్లు, కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 ఏళ్ల నిండిన డ్రైవర్లకు రు.6 వేల పెన్షన్, నివేశనాస్థలం ఇచ్చి ఆదుకోవాలన్నారు.

మాల ఉద్యోగుల సంఘాల ఐక్య అధ్యక్షునిగా అశోక్‌బాబు



అశోక్‌బాబు

టంగుటూరు: రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘాల ఐక్య అధ్యక్షునిగా తుల్లిబిల్లి అశోక్‌బాబును మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని అన్ని సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పౌష్టికాహారంతో మెరుగైన ఆరోగ్యం

పామూరు: పౌష్టికాహార ఆవశ్యకతను గుర్తెరిగి వినియోగించుకోవడం ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు మెరుగైన ఆరోగ్యం పొందవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎంవీఎస్ పార్వతి అన్నారు. మండలంలోని మోట్రావులపాడు అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. గ్రామంలో పౌష్టికాహార ఆవశ్యకత ర్యాలీ నిర్వహించి పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఎమ్మెస్ షేక్.అబిదా, అంగన్‌వాడీ కార్యకర్తలు సుబ్బలక్ష్మి, సునీత, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



వానదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ హజరత్తయ్య

సింగరాయకొండ: వాహనదారులు సరైన ధృవపత్రాలు లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సీఐ సీహెచ్ హజరత్తయ్య హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో మంగళవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టి ధృవపత్రాలు లేని 20 వాహనాలను గుర్తించి వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ధృవీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడపటం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. వాహనదారులకు రూ.15,400 జరిమానా విధించారు. ఎస్సై బి.మహేంద్ర, ఏఎస్సై షేక్ మహబూబ్‌బాషా, వాహనదారులు పాల్గొన్నారు.



సీఎస్‌పురంలో ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచ్, నేతలు



పొన్నలూరులో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ కల్పన



హెచ్ఎంపాడులో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ



వెలిగండ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీఓ రామచంద్రరావు

మొక్కలు నాటుదాం.. భవిష్యత్‌ని కాపాడుదాం

కనిగిరి రూరల్: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీనిమంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. పరిశుభ్రత, పచ్చదనంతో మంచి ఆరోగ్యం లభిస్తోందన్నారు. కమిషనర్ డానియల్ జోసఫ్, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, పి.అరుణోదర్, నేతలు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ శ్రీరామ పద్మావతి అన్నారు. సీఎస్‌పురంలో మంగళవారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంవద్దనుండి ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

పొన్నలూరు: గ్రామాల్లో మొక్కలు నాటి పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపీడీఓ కల్పన అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవకోటి మనుగడకు మొక్కలే జీవనాధారమన్నారు. ఏపీఓ మాచర్ల, అనుమోలు సాంబయ్య, కర్నా కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మొక్కల సంరక్షణ అందరి బాధ్యతని ఎంపీడీఓ కె.లలిత, ఏపీడీ సి.రాజారావు అన్నారు. స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం కస్తూర్బా పాఠశాలలో మొక్కలు నాటారు. ఎంపీడీఓ కె.లలిత, ఏపీడీ సి.రాజారావు, ఎంపీటీసీ ఉడుముల వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ కత్తిరాజారావు, ఈఓఆర్డీఓ షేక్ మస్తాన్ షరీఫ్, ఎస్ఓ ఇందిరా సుహాషిణి, ఏపీఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న కొండపి వేలం కేంద్రం అధికారులు, సిబ్బంది

వెలిగండ్ల: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీఓ రామచంద్రరావు, ఈఓపీఆర్డీ టి.సుకుమార్ అన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలో మంగళవారం స్వచ్ఛత హి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల ఉపయోగం, పర్యావరణ పరిరక్షణ గురించి వివరించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేపించారు. సర్పంచ్ టి.సురేష్‌బాబు, కటికల రిబ్కావెంకటరత్నం, ఎంపీటీసీలు చిలకల వెంకటేశ్వరరెడ్డి, పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొండపి (సింగరాయకొండ): స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వామ్యం కావాలని పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి.సునీల్‌కుమార్ అన్నారు. స్థానిక పొగాకు బోర్డులో మంగళవారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని బోర్డు సిబ్బంది, వ్యాపారులు, రైతులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బోర్డు పరిసరాలు, కార్యాలయంలోని పాత ఫైళ్లను శుభ్రం చేశారు.

పీసీపల్లి: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ముందుతరాలు వారికి బహుమతిగా ఇద్దామని ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో కాలుష్యం పెరిగి రోగాల బారి పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సచివాలయ, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ

పామూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఏపీడీ రాజారావు, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం షేక్.మహబూబ్‌ఖాన్ అన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కంబాలదిన్నె జెడ్పీహెచ్ఎస్‌లో ఏపీఓ బి.మాల్యాద్రి అధ్యక్షతన మొక్కలు నాటారు. అడుసుమల్లి ప్రభాకర్, నీలం రమణయ్య, రత్తయ్య, మన్నం రమణయ్య, పేట తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర



తూర్పునాయుడుపాలెంలో మొక్కలు నాటుతున్న మంత్రి స్వామి

రాష్ట్రాన్ని గ్రీన్ ఏపీగా మార్చుదాం

టంగుటూరు: పచ్చదనాన్ని పెంపొందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత పతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. మండలం లోని తూర్పునాయుడుపాలెంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో మంగళవారం పాల్గొని మొక్కలు నాటారు. మంత్రి మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, సర్పంచ్ తలపనేని రవి, ఏపీఓ సుభాషిణి, ఈసీ దివి కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు దియా, పంచాయతీ కార్యదర్శి అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ

పామూరు: వైఎస్సార్ సీపీ ప్రతి కార్యకర్తకు అన్నివేళలా అండగా ఉంటానని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని కంబాలదిన్నె, బుక్కాపురంలో గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న, రోడ్డుప్రమాదంలో గాయపడ్డ, మృతిచెందిన కార్యకర్తల నివాసాలకు వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ కుటుంబంలో ఎవ్వరికి కష్టం వచ్చినా అండగా నిలుస్తానన్నారు. మాయమాటలు చెప్పి, బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వస్తోందన్నారు. టీడీపీ హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల ఊసే లేదన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కంబాలదిన్నె గ్రామానికి చెందిన మార్తాల భాస్కర్‌మనోజ్‌ను పరామర్శించి రూ.40 వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మండలంలోని బుక్కాపురం గ్రామానికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న మూరబోయిన గంగమ్మను పరామర్శించి రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కాకు నవీన్ కుటుంబసభ్యులను పరామర్శించి రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మార్తాల మాల్యాద్రి, మోరబోయిన గోవర్ధన రాధాకృష్ణ, నీలం వెంకట రమణయ్య, కాకు గంగయ్య, ఎస్సీసెల్ కటికల వెంకటరత్నం, నక్కా మాల్యాద్రి, పిచ్చాల తిరుపతిరెడ్డి, ఇరగల వెంకటేశ్వరరెడ్డి, నీలం శ్రీరాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కంబాలదిన్నెలో భాస్కర్‌మనోజ్‌కు ఆర్థికసాయం అందజేస్తున్న దద్దాల

విశ్వకర్మ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



విశ్వకర్మ మహాయజ్ఞంలో పాల్గొన్న భక్తులు



టంగుటూరులో విశ్వకర్మ చిత్రపటానికి నివాళులు

మద్దిపూడి: విరాట్‌విశ్వకర్మ భగవాన్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు కుందుర్తి గురవాచార్యులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ముందుగా మద్దిపూడి సెంటర్‌లో విశ్వకర్మ భగవాన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర ఆరాధన, కలిశారాధన, పుణ్యాహవచనం, అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో చెన్నుపల్లి శ్రీనివాసాచార్యులు, పొన్నపల్లి బ్రహ్మయ్య, ఆధ్యాత్మికవేత్త శ్రీచక్ర ఉపాసకులు శ్రీశైలం స్వామిజీ, అద్దంకి వెంకట అజయ్, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఈదుమూడి రవిప్రసాదు, వీరబ్రహ్మం, సుబ్బారావు, వీరబ్రహ్మం, పాతకమూరి బాలయ్య, ఈ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: విశ్వకర్మ జయంతి వేడుకలను స్థానిక గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత విశ్వకర్మ నేపథ్యం గురించి వివరించి కేక్ కట్ చేశారు.

భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ శాంతి యజ్ఞం

పామూరు: విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని స్థానిక విరాట్‌నగర్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో మంగళవారం గాయత్రీ సమేత విశ్మకర్మ శాంతియజ్ఞం భక్తిశ్రద్ధలతో వై నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామోత్సవం కనుల పండువగా సాగింది. మండల విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షుడు సొస్సం నాగేంద్రాచారి, ఉపాధ్యక్షుడు బాలబ్రహ్మాచారి, ఆలయ కమిటీ చైర్మన్ ముండ్లపాటి దొరసానయ్యాచారి, శ్రీనివాసాచారి, బాలబ్రహ్మాచారి, బాలచారి, శివయ్యాచారి, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.



విరాట్ విశ్వకర్మ భగవాన్ వేడుకల్లో పాల్గొన్న బీసీ కమిషన్ సభ్యుడు గురవాచార్యులు

నులి పురుగుల నివారణకు కృషి చేద్దాం



నులిపురుగుల మాత్రలను మింగిస్తున్న చైర్మన్ గఫార్



హనుమంతునిపాడులో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు మింగిస్తున్న ఎంఈఓ రమణయ్య

కనిగిరి రూరల్: నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక కాశిరెడ్డి కాలనీలోని పాఠశాల విద్యార్థులకు మంగళవారం నులిపురుగుల నివారణ మాత్రలు మింగించారు. వైద్యశాఖ ఏఎస్ఎం లక్ష్మీ ఆధ్వర్యంలో ఆల్బెండాజోల్ మాత్రలను విద్యార్థులందరికి మింగించారు. హెచ్ఎం వి విజయశ్రీ, పారాలీగల్ వలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతనిధులు మంద్రు రమేష్, నవకుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం 3815 మంది విద్యార్థులకు నులుపురుగుల మంత్రాలు పంపిణీ చేశారు. ఎంఈఓ ఎస్.రమణయ్య, సీహెచ్ఓ కేవీ చెన్నయ్య, హెచ్ఎం బొబ్బరాజు పాల్గొన్నారు.

పొన్నలూరు: అల్‌బెండజోల్ మాత్రలు వలన నులి పురుగుల నివారణ చేపట్టవచ్చునని పీహెచ్‌సీ సీహెచ్‌వో ఎస్ సుబ్బారావు అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ కల్పన, ప్రిన్సిపాల్ రాజేంద్రబాబు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నిమ్మ తోటల పరిశీలన



తెగుళ్లను పరిశీలిస్తున్న హెచ్ఓ అంజలిబాయి

సాక్షి ఎఫెక్ట్..

హనుమంతునిపాడు: పండ్ల తోటలకు సోకిన తెగుళ్ల నివారణకు ఉద్యానవన శాఖ అధికారులు సూచనలు, సలహాలను రైతులు పాటించాలని హెచ్ఓ ఎం అంజలిబాయి అన్నారు. నిమ్మకు తెగుళ్లు..రైతుకు దిగులు అన్న శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం హనుమంతునిపాడు, హాజీపురం, కొండారెడ్డిపల్లి, దాసరిపల్లి గ్రామాల్లో నిమ్మ తోటలు పరిశీలించారు. నిమ్మకు సోకిన తెగుళ్లను పరిశీలించారు. ఎండుపుల్ల తెగులు, ఆకుముడత, కాయకు మంగు, పల్లాకు, వేరుకుళ్లు, మాను బంక తెగుళ్లను పరిశీలించారు. తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువులు, నివారణకు వాడాల్సిన మందులపై సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఉద్యానవన అధికారులు సలహాలు మేరకు మందులు వాడాలన్నారు. ఉద్యానవన శాఖ అధికారులు సూచలు పాటిస్తే నిమ్మకు తెగుళ్లను పూర్తిగా నివారించ వచ్చన్నారు. వీఏఏ షేక్ ఖాదీర్, రైతులు ఉన్నారు.

బొల్లినేని భద్రయ్యకు తెలుగు వెలుగు నంది పురస్కారం

మద్దిపూడి: మండలంలోని రావెళ్లవారిపాలెం గ్రామానికి చెందిన బొల్లినేని భద్రయ్యకు సామాజిక సేవారంగంలో విశేష కృషి చేసినందుకు తెలుగు వెలుగు నంది పురస్కారం లభించింది. ఇటీవల విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో గిడుగు వెంకట రామమూర్తి జయంతి ఉత్సవాల సందర్భంగా కాళోజీ బుక్ఆఫ్ రికార్డ్స్ నేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ న్యూఢిల్లీ వారి సహకారంతో తెలుగు వెలుగు సంస్థ బొల్లినేని భద్రయ్యకు తెలుగు వెలుగు నంది పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల అవార్డు గ్రహీతలు, గుర్రం జాషువా కవి వారసురాలు అమృతపూర్ రేవతి, ఝాన్సీ లక్ష్మీబాయి వారసురాలు శాంతాబాయి, మండలి లక్ష్మణబాబు, శ్రీకృష్ణదేవరాయుల విద్యాలయం మాజీ సభ్యులు కొండ్రు సుధాకర్‌బాబు పాల్గొన్నారు.



నంది పురస్కారాన్ని అందుకున్న బొల్లినేని భద్రయ్య

పడిపోతున్న లో గ్రేడ్ పొగాకు ధర

కొండపి (సింగరాయకొండ): స్థానిక పొగాకు వేలం కేంద్రంలో లో గ్రేడ్ ధర రోజు రోజుకు పడిపోతుంది. గత పది రోజుల్లోనే లో గ్రేడ్ ధర కేజీకి రూ.30 వరకు పడిపోయింది.దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. మంగళవారం వేలంలో చౌటుపాలెం, దాదా నాయుడుపాలెం, పోలిరెడ్డి పాలెం, రామాయపాలెం, దాసిరెడ్డిపాలెం, కొండపి గ్రామాలకు చెందిన రైతులు 1300 బేళ్లను వేలానికి తీసుకురాగా అందులో 1020 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశశారు. గరిష్ట ధర రూ.358, కనిష్ట ధర రూ.170, సరాసరి రూ.292.65 పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు.

979 పొగాకు బేళ్ల కొనుగోలు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం జరిగిన వేలంలో 979 పొగాకు బేళ్ల వ్యాపారులు కొనుగోలు చేశారు. కమ్మవారిపాలెం, కట్టుబడిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1113 బేళ్లను వేలానికి తీసుకురాగా 979 బేళ్లను కొనుగోలు చేసి 134 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.358, కనిష్ట ధర రూ.190, సరాసరి రూ.321.73 పలికింది. వేలంలో 45 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.


వీఓఏలను కొనసాగించాలి

పామూరు: పాత వీఓఏను కొనసాగించాలని, అక్రమంగా పొదుపు సంఘాల సభ్యులకు ఎవ్వరికి తెలియకుండా వీఓఏను తొలగించడం సరికాదని మండలంలోని మోపాడు గ్రామైక్య సంఘంలోని పొదుపు గ్రూపుల అధ్యక్షులు, గ్రూపు సభ్యులు మంగళవారం ఎంపీపీ గంగసాని లక్ష్మి, ఎంపీడీఓ బొలినేని సురేష్‌లను కోరారు. మండలంలోని మోపాడు గ్రామానికి చెందిన మోపాడు గ్రామైఖ్య సంఘ వీఓఏ బోయళ్ల సుహాసిని తొలగించడంపై సంఘం పరిధిలోని సభ్యులు ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. పాత వీఓఏనే కొనసాగించాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. అనంతరం వినతిపత్రాన్ని ఎంపీడీఓ, ఎంపీపీకి అందజేశారు. షేక్.హుసేన్‌బీ, విజయమ్మ, నాగమణి, రాధ, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.



ఎంపీపీ లక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న సంఘ సభ్యులు

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి




వెలిగండ్లలో విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈఓ చంద్రమౌళేశ్వరరావు

వెలిగండ్ల: విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబోధన ఉండాలని డిప్యూటీ డీఈఓ చంద్రమౌళేశ్వర రావు అన్నారు. మండలంలోని వెలిగండ్ల, మొగళ్లూరు, ఇమ్మడిచెరువు జెడ్పీ ఉన్నత పాఠశాలలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈఓ మాట్లాడుతూ ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించాలన్నారు. పాఠ్యపుస్తకాలను, ఉపాధ్యాయుల రిజిస్టర్లను, పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఎంఈఓలు దాసుప్రసాద్, దేవిరెడ్డి రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

హనుమంతునిపాడు: సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయునికి బోధన పద్ధతులపై మంచి అవగాహన ఉండాలని ఎంఈఓలు జి.పెద్దిరాజు ఎస్.రమణయ్య అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో మంగళవారం కనిగిరి డివిజన్‌లోని ఆరు మండలాల్లో సైన్సు బోధించే ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ తరగతులు నిర్వహించారు. కాంప్లెక్స్ చైర్మన్ బొబ్బరాజు సుబ్బారావు, పీఆర్‌పీలు కొటికల బాదుర్ల, పవిత్ర, ఆర్‌పీలు శశిభూషన్ గౌడ పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, లబ్ధిదారులు

పీసీపల్లి: ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన అసైన్మెంట్ భూములను కనిగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిష్టర్ చేయించుకొని అక్రమ విక్రయాలు చేశారని, వాటిని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ జాన్ ఇర్విన్‌కు వినతి పత్రం అందజేశారు. దీనిపై ఆర్డీఓ మాట్లాడుతూ తహసీల్దార్‌తో విచారణ చేయించి పేదలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

పీఎం ఆవాస్ యోజన గృహ ప్రవేశం

వలేటివారిపాలెం: మండలంలోని పోకూరు గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహ ప్రవేశం పథకం కింద ఇద్దరు లబ్ధిదారులు గృహ ప్రవేశం చేసినట్లు హౌసింగ్ ఏఈ శ్రీనాథ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఒక్కో ఇంటికి రూ.1,80,000 ప్రకటించినట్లు తెలిపారు. లబ్ధిదారులు అప్పనబోయిన మాల్యాద్రి, గండిబోయిన నరసమ్మలకు ఏఈ ఇంటి తాళాలు అధికారికంగా అందజేశారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, తదితరులు పాలొన్నారు.